TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 11 శుక్రవారం, సెప్టెంబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 127 తెలుగువారి పత్రిక..... మీ కోసం

ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై ప్రభుత్వం దృష్టి సారించింది

- రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్న భట్టి
- ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల కోసం శ్రీశైలం, సాగర్ తదితర రిజర్వాయర్లను పరిశీలిస్తున్నామని వెల్లడి
- విద్యుత్ డిమాండ్ 19 వేల మెగావాట్లకు చేరిందన్న డిప్యూటీ సీఎం

తెలంగాణలో పునరుత్పాదక శక్తి (రెన్యువబుల్ ఎనర్జీ) రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, అందులో భాగంగా రిజర్వాయర్లపై 'ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ల' ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. శాసనసభ సమావేశాల్లో సోలార్ పవర్ ప్రాజెక్టులపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు, ఆయన మంత్రివర్గానికి సిద్ధరామయ్య అభినందనలు తెలియజేశారు. విధానసౌధలోని బాంక్వెట్ హాల్‌లో గురువారం నిర్వహించిన 'దృఢ కర్ణాటక సంకల్ప - 100 రోజుల విజయవంతమైన ప్రస్థానం' కార్యక్రమంలో సిద్ధరామయ్య ప్రసంగించారు. 100 రోజుల మైలురాయి అనేది కేవలం వేడుకలకు పరిమితం కాకూడదని, ప్రభుత్వం తన పనితీరును ప్రజల ముందు ఉంచి, బాధ్యతలను ఏ మేరకు నెరవేరుస్తోందో నిరూపించుకోవడానికి ఇదొక చక్కని అవకాశమని ఆయన పేర్కొన్నారు. డీకే శివకుమార్ నేతృత్వంలోని సర్కార్ సరైన మార్గంలోనే సాగుతోందని తాను భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రతిపక్షాల నుంచి విమర్శలు ఎదురైనప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఐదు గ్యారెంటీ పథకాలను విజయవంతంగా అమలు చేసిందని సిద్ధరామయ్య గుర్తు చేశారు. ఈ పథకాల కోసం ఏటా సుమారు రూ. 52,000 కోట్లు వెచ్చిస్తున్నట్లు ఆయన వివరించారు. సామాజిక అసమానతలను తొలగించి, అన్ని వర్గాల పేదలకు అండగా నిలవడమే ఈ పథకాల ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇదే తరుణంలో ప్రతిపక్ష బీజేపీ తీరుపై సిద్ధరామయ్య విమర్శలు గుప్పించారు. బీజేపీ చేపట్టిన 'బళ్లారి చలో' పాదయాత్రను కేవలం ఒక రాజకీయ గిమ్మిక్కుగా ఆయన అభివర్ణించారు. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రంలోని కరువు పరిస్థితులపై చర్చించకుండా, కేవలం మాజీ మంత్రి నాగేంద్ర రాజీనామా అంశంపైనే బీజేపీ రాజకీయం చేస్తోందని ఆరోపించారు. కరవు సహాయక చర్యల కోసం పూర్తిగా కేంద్రంపైనే ఆధారపడవద్దని, అవసరమైన తాలూకాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించి, రాష్ట్ర ప్రభుత్వమే చొరవ తీసుకోవాలని సీఎం శివకుమార్‌కు సూచించారు.

తమిళనాడులో రాష్ట్ర పార్టీగా టీవీకే.. విజయ్ పార్టీకి

ఈసీ అధికారిక గుర్తింపు...

- తమిళగ వెట్రి కళగంకు రాష్ట్ర పార్టీ హోదా కల్పించిన ఈసీ
- విజయ్ పార్టీకి శాశ్వత గుర్తుగా 'విజిల్' కేటాయింపు
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో 108 సీట్లు గెలిచిన టీవీకే
- తొలి ఎన్నికల్లోనే 34.92 శాతం ఓట్లు సాధించిన పార్టీ
- తమిళనాడులో ఏడో రాష్ట్ర పార్టీగా అవతరించిన టీవీకే

ప్రముఖ నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీకి భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) రాష్ట్ర పార్టీగా అధికారిక గుర్తింపునిచ్చింది. పార్టీకి శాశ్వత ఎన్నికల గుర్తుగా 'విజిల్'ను కేటాయిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే కనబరిచిన అద్భుత పనితీరు ఆధారంగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. ...మిగతా 2 లో...

తొలిసారి ఎన్నికల బరిలో నిలిచిన టీవీకే, మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 108 స్థానాలను కైవసం చేసుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. రాష్ట్రవ్యాప్తంగా పోలైన ఓట్లలో 34.92 శాతం సాధించి తన సత్తా చాటింది. ఎన్నికల నిబంధనల ప్రకారం, ఒక పార్టీకి రాష్ట్ర పార్టీ హోదా దక్కాలంటే కనీసం 6 శాతం ఓట్లతో పాటు రెండు అసెంబ్లీ స్థానాలు గెలవాలి లేదా మొత్తం ఓట్లలో 8 శాతం సాధించాలి. టీవీకే ఈ నిబంధనలను సునాయాసంగా అధిగమించి ఈ గుర్తింపును సొంతం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీవీకేకు 'విజిల్'ను ఉమ్మడి గుర్తుగా ఈసీ కేటాయించగా, ఎన్నికల్లో సాధించిన ఘన విజయం నేపథ్యంలో ఇప్పుడు అదే గుర్తునే శాశ్వతంగా ఖరారు చేసింది. తాజా గుర్తింపుతో భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ టీవీకే ఇదే గుర్తుపై పోటీ చేసే అవకాశం లభించింది. తమిళనాడులో ఇప్పటికే గుర్తింపు పొందిన డీఎంకే, ఏఐఏడీఎంకే, సీపీఐ, వీసీకే, నామ్ తమిళర్ కట్చి, డీఎండీకే వంటి పార్టీల సరసన ఇప్పుడు టీవీకే కూడా చేరింది. ఫలితంగా రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల సంఖ్య ఏడుకు చేరుకుంది. ఈ పరిణామం తమిళ రాజకీయాల్లో టీవీకేను ఒక ప్రధాన శక్తిగా ఆవిష్కరించింది.

రూ. 200 కోట్ల భూమిని రేవంత్ రెడ్డి ఆయన సోదరుడికి కట్టబెట్టాడు: కేటీఆర్

- రేవంత్ రెడ్డి తన 18 గంటల సమయాన్ని ఆయన సోదరుల కోసం కేటాయిస్తున్నారన్న కేటీఆర్
- లక్ష మూలధనం ఉన్న కంపెనీకి రూ. 200 కోట్ల భూమిని కట్టబెట్టారని ఆరోపణ
- ఈ భూ కుంభకోణంపై ఈడీ, సీబీఐలతో కేంద్రం విచారణ జరిపించాలని డిమాండ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడు కొండల్ రెడ్డికి చెందిన షెల్ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ.200 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని కట్టబెట్టారని, ఈ భూదోపిడీని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వరుసగా సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆ వివాదాస్పద భూ కేటాయింపు స్థలాన్ని ఈరోజు ఆయన సందర్శించిన పర్యవేక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని నిత్యం చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి, ఆ సమయాన్నంతా తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాకుండా తన సొంత సోదరులు, బినామీ షెల్ కంపెనీల లబ్ధి కోసమే కేటాయిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేవలం రూ. లక్ష మూలధనంతో నడిచే కంపెనీకి ఐదెకరాల విలువైన భూమిని ఎలా కేటాయిస్తారని కేటీఆర్ నిలదీశారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ ఇజ్రాయెల్ వ్యాపార భాగస్వామ్యాలపై ప్రధాని మోదీని ప్రశ్నిస్తుంటే, ఇక్కడ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రేవంత్ రెడ్డి సోదరుడి కోసం 'ఇజ్రాయెల్ ఇన్నోవేషన్' సంస్థతో ఒప్పందాలు కుదుర్చుకుని ఏరోస్పేస్, డిఫెన్స్ వెంచర్ల పేరుతో భూములు కొల్లగొడుతోందని ఆరోపించారు. నెలకు రూ.4,000 పింఛన్, మహిళలకు రూ.2,500, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి ప్రజలకు మొండిచేయి చూపించిన కాంగ్రెస్, సీఎం సొంత తమ్ముళ్లకు మాత్రం అద్భుతమైన ఉపాధి, వందల కోట్ల ఆస్తులు కట్టబెడుతోందని దుయ్యబట్టారు.

ఉద్యోగులకు గుడ్‌న్యూస్...

- ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డితో జేఏసీ చర్చలు
- ఆరు డీఏలు త్వరలో ప్రకటిస్తామని సీఎం హామీ
- పీఆర్సీ నివేదికను వెంటనే అందేలా చర్యలు
- ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను తెలియజేసిన నేతలు
- ఉద్యోగుల పక్షాన ఉంటానని సీఎం హామీ

ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులు ప్రభుత్వ ఆహ్వానం మేరకు సీఎంను కలిసి తమ సమస్యలను వివరించారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, పెరుగుతున్న పని ఒత్తిడిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులకు జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని వివరించారు. పీఆర్సీ కమిటీ నివేదిక ఆలస్యం కావడంతో ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనను కూడా జేఏసీ నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగ సంఘాల నాయకులపై పెరుగుతున్న ఒత్తిడి గురించి కూడా వివరించారు. సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన సీఎం.. తాను ఎప్పుడూ ఉద్యోగుల పక్షానే ఉంటానని హామీ ఇచ్చినట్లు 'తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్' (టీఆర్ఈఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు కె. గౌతమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రమణ్ రెడ్డి తెలిపారు. ఆరు డీఏలపై త్వరలోనే ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు వెల్లడించారు. పీఆర్సీ కమిటీ నివేదిక కూడా వెంటనే తనకు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని సీఎం స్పష్టం చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సీఎం సానుకూలంగా స్పందించి హామీలు ఇవ్వడంపై టీఆర్ఈఎస్ఏ రాష్ట్ర నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని నేతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో టీఆర్ఈఎస్ఏ గౌరవాధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి ఉన్నారు.

డీకే శివకుమార్ పాలనకు 100 రోజులు..

సిద్ధరామయ్య ఏమన్నారంటే...!

- ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రభుత్వం సరైన దిశలోనే వెళుతోందన్న సిద్ధరామయ్య
- 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సీఎం, కేబినెట్‌కు అభినందనలు
- ఏడాదికి రూ.52,000 కోట్లతో ఐదు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని వెల్లడి
- బీజేపీ బళ్లారి పాదయాత్రను ఒక రాజకీయ జిమ్మిక్కుగా అభివర్ణన
- కరువు సాయం కోసం కేంద్రంపై ఆధారపడొద్దని ప్రభుత్వానికి సూచన

కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం సరైన దిశలోనే పయనిస్తోందని మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు సిద్ధరామయ్య ధీమా వ్యక్తం చేశారు. శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు, ఆయన మంత్రివర్గానికి సిద్ధరామయ్య అభినందనలు తెలియజేశారు. విధానసౌధలోని బాంక్వెట్ హాల్‌లో గురువారం నిర్వహించిన 'దృఢ కర్ణాటక సంకల్ప - 100 రోజుల విజయవంతమైన ప్రస్థానం' కార్యక్రమంలో సిద్ధరామయ్య ప్రసంగించారు. 100 రోజుల మైలురాయి అనేది కేవలం వేడుకలకు పరిమితం కాకూడదని, ప్రభుత్వం తన పనితీరును ప్రజల ముందు ఉంచి, బాధ్యతలను ఏ మేరకు నెరవేరుస్తోందో నిరూపించుకోవడానికి ఇదొక చక్కని అవకాశమని ఆయన పేర్కొన్నారు. డీకే శివకుమార్ నేతృత్వంలోని సర్కార్ సరైన మార్గంలోనే సాగుతోందని తాను భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రతిపక్షాల నుంచి విమర్శలు ఎదురైనప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఐదు గ్యారెంటీ పథకాలను విజయవంతంగా అమలు చేసిందని సిద్ధరామయ్య గుర్తు చేశారు. ఈ పథకాల కోసం ఏటా సుమారు రూ. 52,000 కోట్లు వెచ్చిస్తున్నట్లు ఆయన వివరించారు. సామాజిక అసమానతలను తొలగించి, అన్ని వర్గాల పేదలకు అండగా నిలవడమే ఈ పథకాల ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇదే తరుణంలో ప్రతిపక్ష బీజేపీ తీరుపై సిద్ధరామయ్య విమర్శలు గుప్పించారు. బీజేపీ చేపట్టిన 'బళ్లారి చలో' పాదయాత్రను కేవలం ఒక రాజకీయ గిమ్మిక్కుగా ఆయన అభివర్ణించారు.

సాక్షాత్తు సీఎం సొంత ఊరిలోనే ఈ దుస్థితా..?

- విద్యుత్ రంగాన్ని కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందన్న కేటీఆర్
- పాతకాలపు కరెంట్ కోతలు పునరా వృతమవుతున్నాయని విమర్శ
- రేవంత్ సొంత గ్రామంలోనే రైతులు విద్యుత్ కోతలతో అల్లాడుతున్నారన్న కేటీఆర్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని... కేసీఆర్ హయాంలో లభించిన 24 గంటల నాణ్య మైన ఉచిత విద్యుత్ స్థానంలో మళ్లీ పాత కాలపు కరెంటు కోతలు పునరావృ తమవు తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.

కేటీఆర్, హరీశ్ రావుపై లైంగిక వేధింపుల కేసు

- మహిళా పోలీసులతో దురుసు ప్రవర్తన ఆరోపణలపై బీఆర్ఎస్ నేతలపై లైంగిక వేధింపుల కేసు
- కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై ఎఫ్ఐఆర్
- అసెంబ్లీ వద్ద చొక్కాలు విప్పి ఇబ్బంది పెట్టారని మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదు
- భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసిన సైఫాబాద్ పోలీసులు

తెలంగాణ అసెంబ్లీ వద్ద విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసులతో దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి టి. హరీశ్‌రావు సహా నలుగురు నేతలపై పోలీసులు లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. ఓ మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైఫాబాద్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గేట్ నెం.3 వద్ద మహిళా కానిస్టేబుళ్లు భద్రతా విధుల్లో ఉన్నారు. ఆ సమయంలో రాజకీయ నినాదాలున్న నల్ల టీ-షర్టులు ధరించి, ప్లకార్డులతో కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ నేతలు అక్కడికి చేరుకున్నారు.

వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

లిసన్నాహక సమావేశంలో అధికారులకు కలెక్టర్ ప్రతీక్ జైన్ దిశానిర్దేశం..

సంగారెడ్డి సెప్టెంబర్ 10 తెలంగాణ మంజీరా న్యూస్

ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సజావుగా సేకరించేందుకు ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. 2026--27 వానాకాలం సీజన్‌లో వరి ధాన్యం సేకరణకు సంబంధించి గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ టి.ఎల్. సంగీతతో కలిసి సంబంధిత శాఖల అధికారులు, రవాణా కాంట్రాక్టర్లతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వానాకాలం సీజన్‌లో జిల్లాలో సుమారు రెండు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. దీనికి అనుగుణంగా జిల్లాలో 227 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. సన్న రకంకు దొడ్డ రకం ధాన్యానికి అవసరమైన విధంగా వేర్వేరు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారురైతుల పంట దిగుబడి చేతికందే సమయానికి ఆయా ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి పూర్తి మద్దతు ధర పొందేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, గన్నీ బ్యాగులు తదితరాలను తగినంతగా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. తూకం, తరుగు తదితర అంశాల్లో రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తగిన సంఖ్యలో రవాణా వాహనాలను ముందుగానే సమకూర్చుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన ప్రదేశాలను/ గోడౌన్లను గుర్తించాలని అధికారులకు సూచించారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కొనుగోలు కేంద్రాల్లో ముందుగానే సిద్ధంగా ఉంచాలని అన్నారు.ధాన్యం సేకరణ ప్రారంభమైనప్పటి నుంచి ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్. సాంగీత, డీఎస్ఓ బాలసరోజ, సివిల్ సప్లయిస్ డీఎం జయశ్రీ, డీసీఓ కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా మార్కెటింగ్, రవాణా, డీఆర్‌డీఓ, వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్లో చాకలి ఐలమ్మకు ఘనంగా వర్ధంతి.

నర్సాపూర్ తెలంగాణ మంజీరా న్యూస్.

తెలంగాణ అంటేనే ఒక తెగువ ఒక పోరాటం నిత్య చైతన్య ప్రజా పోరాటంలో నిలయం అలాంటి తెలంగాణలో 1940లో జరిగిన ప్రజా ఉద్యమ భారత దేశంలోనే ఒక కీలక ఘట్టం ఆనాటి తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ దుస్థితిని ఆకర్షించింది కారణం సామాన్య ఆయుధం పట్ల పాలకవర్గాలపై యుద్ధం చేసిన వైనం అది అయ్యా మీ బాంచన్ కాల్మొక్త అంటూ సామాన్య జనం పరాధీనమైన సందర్భంలో గోల్కొండ కిలాకింద నీ గోరి కడుతం కొడుక నైజాము సర్కరోడా అంటూ నిర్మించేలా చేసిన ప్రజా యుద్ధం తెలంగాణ సాయుధ పోరాటం సామాన్యులు శివంగులై పోల్చేసిన సందర్భం అది అంతటి పోరాటంలో చాకలి ఐలమ్మ ఒక అగ్ని కనిక ఉద్యమానికి ఆమె పోరాటం ఒకకేంద్ర స్థానం సామాన్య కుటుంబం అతి సాధారణ మహిళ కానీ ఆ సామాన్యమైన పోరాటం ఆమెది తెలంగాణ సాయుధ పోరాటం చరిత్రలోనే ఐలమ్మది ఒక కీలక అధ్యాయం అని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ నాగేందర్ గౌడ్ పేర్కొన్నారు ఒకనాటి నిజం సంవత్సరంలో నేటి తెలంగాణ ఓ భాగం నైజాం ప్రాంతంలో దొరలు దేశ్ముకులు .దేశ్పాండేలు భూస్వాములు పెత్తందార్లు నిజాంకు కష్టం కడుతూ గ్రామాలపై అధికారం చలారించేవారు ఆనాడు వారు ఆడింది ఆట పాడింది పాట దొరలు ప్రజలను వివిధ పన్నులపేరుతో పీడించడమే కాకుండా వారిలో నిర్బంధపెట్టి చేయించుకునేవారు చాకలి. మంగలి. కుమ్మరి .కుమ్మరి. చేనేత .ఇలా వృత్తి కులాల ప్రజల బతుకులు పూర్తిగా తెల్లారేది కాదువారి వంతుల వారిగా పొద్దు పొడవకముందే దొర గదిలో ప్రత్యక్షమై అన్ని పనులు చేసేవారు సొంత ఆస్తిత్వం ఆత్మగౌరవం గురించి మాట్లాడే ధైర్యం లేని స్థితి ఆనాటి జన సామాన్య అనేది ఇంత ముందుకు వెళ్లాలంటే నైతిక రోమాలు కాళ్లు చెప్పులు అరిగేదాకా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే అని బిజెపి సీనియర్ నాయకులు వెంకట్ నాగేందర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

వీరనారి చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయ అడిషనల్ కలెక్టర్ పాండు

సంగారెడ్డి, సెప్టెంబర్ 10:--

వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్ పక్కన ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా అదనపు కలెక్టర్ పాండుపూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలకు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటానికి సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు. ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేటలో కృత్రిమ ఇసుక దందా పట్టించుకోని అధికార యంత్రాంగం.

మా శాఖకు ఎలాంటి సంబంధం లేదు . మైనింగ్ అధికారులు..

రెవెన్యూ శాఖకు సంబంధం ఇరిగేషన్ అధికారులు

ఇసుక రవాణా అక్రమంగా ఎక్కడ జరగడం లేదు రెవెన్యూ శాఖ అధికారులు

సంగారెడ్డి తెలంగాణ మంజీరా న్యూస్ సెప్టెంబర్ 10

సంగారెడ్డి కేంద్రానికి కేవలం 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇస్మాయిల్ ఖాన్ పేట లో నక్క వాగు గౌడిచర్ల చుట్టుపక్క ప్రాంతాల్లో రాత్రి పగలు 50 నుంచి 100 లారీలు అక్రమ ఇసుక రవాణా చేస్తూ ఉంటే గ్రామ నికి సంబంధించిన సెక్రటరీ వీఆర్ఏ గ్రామ సర్పంచ చోద్యం చూస్తూ ప్రకృతి ప్రసాదించిన పర్యావరణాన్ని సిద్ధం చేస్తూ అధికారులు హెచ్చరించినలెక్కచేయకుండా ఇష్టానుసారంగా ఇసుక దందా జరుగుతుంది. ఇంత జరుగుతున్నా కూడా మాకేమీ తెలియనట్టుగా రెవెన్యూ శాఖ అధికారులు ఎలాంటి ఇసుక అక్రమ రవాణా జరగడం లేదని చెప్పడం సూచనీయం నక్క వాగులో నీరు లేకపోయినా బోర్లు వేసి పూల ద్వారా నీరు పంపించేసి కృత్రిమ ఇసుకను తయారు చేస్తున్న ప్రత్యక్షంగా కనిపిస్తున్న కూడా అధికారులు చూసి చూడనట్టు వివరించడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఉన్నత అధికారులు జిల్లా కలెక్టర్ సైతం స్పందించాల్సిన అవసరం ఉందని గ్రామంలో రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయని దుమ్ము ధూళితో గ్రామం మొత్తం లారీలతో కష్టంగా ఉందని వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులను పాత్రికేయులు సంప్రదించగా ఎక్కడ ఎలాంటి అక్రమ ఇసుక రవాణా తయారీ కేంద్రాలు లేవని చెప్పడం విడ్డూరంగా ఉంది. అక్కడికి వెళ్లిన పాత్రికేయులు అక్కడ చేసినటువంటి పనులను చిత్రీకరించడం జరిగింది.

ఇవి సాక్షాలు కావా అధికారుల తప్పుడు సమాచారంతో వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతున్న అధికారులు ఇంకెన్నాళ్లు అక్రమదారులకు వత్తాసు పలుకుతారు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

ఏక్ పేడ్ మా కే నామ్'లో భాగంగా మొక్కల నాటే కార్యక్రమం.

నర్సాపూర్ తెలంగాణ మంజీరా న్యూస్.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంతో అవసరం.మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతఆర్ డి ఓ పి. రామకృష్ణ.నర్సాపూర్ నేషనల్ గ్రీన్ క్రాప్స్ కార్యక్రమంలో భాగంగా విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ , నర్సాపూర్, ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ మరియు యు బి ఏ సంయుక్తంగా 'ఏక్ పేడ్ మా కే నామ్' పేరుతో మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఆర్ డి ఓ పి. రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంతో అవసరమని, నాటిన మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైపర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. రమేష్, డా. రాజేంద్ర ప్రసాద్, డా. వనిత, డా. లక్ష్మి, డా. సి. సౌజన్య, బ్రెయిట్ ఏ శీ టిలన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కళాశాల వివిధ విభాగాల హెచ్ ఓ డి లు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు జి. సూర్యం, ఈ. రాజిత, డా. వై. దివ్య, వెంకటేష్, వై. కొండల్ రెడ్డి, ఏ ఏ ఓ ఎల్ డి ఎస్ పి వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఒక మొక్క నాటి -- పర్యావరణాన్ని కాపాడుదాం, భవిష్యత్ తరాలకు పచ్చని ప్రపంచాన్ని అందిద్దాం' అనే సందేశంతో విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

aaBVRIT నుంచి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పోటీల్లో జాతీయ స్థాయికి 50 జట్లు

నర్సాపూర్ తెలంగాణ మంజీరా న్యూస్.

బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (దీ౦=ఌ)లో నిర్వహించిన రెండు రోజుల స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్-2026 పోటీలు గురువారం ఘనంగా ముగిశాయి. సెప్టెంబరు 9, 10 తేదీల్లో కళాశాలలోని జూబీ బ్లాక్ సెమినార్ హాల్‌లో ఈ పోటీలు నిర్వహించారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, మేనేజర్ బాపిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన హ్యాకథాన్‌లో మొత్తం 360 జట్లు పాల్గొన్నాయి. వీటిలో 74 హార్డ్‌వేర్, 286 సాఫ్ట్‌వేర్ జట్లు ఉన్నాయి. సివిల్, ఈసీఈ, సీఎస్ఈ, ఈఈఈ, మెకానికల్, ఐటీ, ఏఐఎంఎల్ తదితర విభాగాలకు చెందిన 2,160 మంది విద్యార్థులు, వీరిలో 729 మంది విద్యార్థినులు, తమ సాంకేతిక ప్రతిభను ప్రదర్శించారు.స్మార్ట్ ఆటోమేషన్, గ్రీన్ టెక్నాలజీ, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, హెల్త్‌కేర్, వ్యవసాయం తదితర రంగాల్లోని సామాజిక సమస్యలకు విద్యార్థులు వినూత్న సాంకేతిక పరిష్కారాలను రూపొందించి ప్రదర్శించారు. జ్యూరీ సభ్యులు సమగ్ర మూల్యాంకనం అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 50 జట్లను జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2026 పోటీలకు ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే తెలిపారుకార్యక్రమంలో ఎస్పీ ఓసీ కోఆర్డినేటర్ డాక్టర్ యు. గణేష్ నాయుడు, టి.పి.ఒ డాక్టర్ జె. బంగార్రాజు, విద్యార్థి కోఆర్డినేటర్లు డి. లిఖిల్, ఎం. అచా సా గిడియాన్, కె. హిరణ్మయి, సిహెచ్. ఆశ్రిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు. కళాశాలలోని అన్ని విభాగాల అధిపతులు (ఎశీణం) హ్యాకథాన్‌లో పాల్గొని, తమ తమ విభాగాలకు సంబంధించిన జట్ల ప్రాజెక్టులను పరిశీలిస్తూ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహాన్ని అందించారు.

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కు మట్టి వినాయక విగ్రహం అందజేత

సంగారెడ్డి జిల్లా

ఎస్పీ పరితోష్ పంకజ్ కు బీఆర్ఎస్వీ నాయకులు అఖిల్ మర్యాదపూర్వకంగా కలిసి మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని, ప్రజలు కూడా మట్టి విగ్రహాలనే వినియోగించి పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని వారు సూచించారు.మట్టి వినాయక విగ్రహాల వినియోగంతో నీటి కాలుష్యాన్ని నివారించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని అఖిల్ పేర్కొన్నారు. .ఈ సందర్భంగా ఎస్పీ మట్టి వినాయక విగ్రహాన్ని స్వీకరించి, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను అభినందించారు.కార్యక్రమంలో అసద్,అద్నాన్, సబీల్ తదితరులు ఉన్నారు

చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

తెలంగాణ మంజీర న్యూస్..

పటాన్చెరు డివిజన్ పరిధిలోని రజక సంఘం కార్యాలయం వద్ద చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి గౌరవ శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు పటాన్చెరు మాజీ కార్పొరేటర్ శ్రీ మెట్టు కుమార్ యాదవ్ గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని, ఆమె ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు మహేష్ గారు సంఘం ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొడిశెట్టిపల్లిలో (సర్) యూరిన్ ప్రోగ్రాం అవగాహన కార్యక్రమం

సంగారెడ్డి సెప్టెంబర్ 10 తెలంగాణ మంజీరా న్యూస్

మునిపల్లి మండలం బొడిశెట్టిపల్లి గ్రామంలో(సర్) యూరిన్ ప్రోగ్రాం లో భాగంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ పోటీగారి మల్లేశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమ్మరి బస్వరాజ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్వేత, గ్రామ జీపీఓ చాపల రాజు, సూపర్ వైజర్ అంజన్ కుమార్, జీపీఓలు శివరాజ్ కుమార్, చంద్ర ప్రకాష్, బీఎన్ఓ సుమలత, వార్డు మెంబర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన బీఆర్ఎస్ యువ నాయకుల అరెస్టు

తెలంగాణ మంజీర న్యూస్..

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన బీఆర్ఎస్ యువ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.ప్రతిపక్ష ఎమ్మెల్యేల గొంతును అణచివేసే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బిఆర్ఎస్వీ నాయకులు అఖిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం, ప్రజల గొంతును వినిపించడం ప్రతిపక్షాలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపేందుకు, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమైన తమను ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఈ కార్యక్రమం లో దీ=ం యూత్ నాయకులు గౌతమ్, అసద్, రామ్ ,లక్ష్మణ్ , సంగమేష్, మనం పాల్గొన్నారు

జాతీయస్థాయిలో న్యాయపోరాటానికి ఢిల్లీకి వెళ్లిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

నర్సాపూర్ తెలంగాణ మంజీరా న్యూస్.

ఇటీవల శాసనసభ పరిసరాల్లో బి ఆర్ ఎస్ మహిళల ఎమ్మెల్యేలపై జరిగిన దాడి ఘటనతీవ్రంగా పరిగణించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్ద జరిగిన సంఘటన పై జాతీయస్థాయిలో న్యాయపోరాటానికి ఎమ్మెల్యేలు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కోవా లక్ష్మి ఢిల్లీకి వెళ్లినట్టు సమాచారం ఒక మహిళ అని అనుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విచక్షణ రహితంగా పోలీసులు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలపై చేసినటువంటి సంఘటనలు రాష్ట్రస్థాయిలో దుమారం సంఘటన అందరికీ తెలిసిన విషయమే ఇట్టి విషయంపై రేపు ఢిల్లీలో జాతీయ మహిళా కమిషన్ జాతీయ మానవ హక్కుల కమిషన్ అదేవిధంగా వివిధ ప్రతినిధులను కలిసి శాసనసభ పరిసరాల్లో జరిగిన సంఘటన పోలీస్ శాఖ పై బిఆర్ఎస్ పార్టీ తమకు ఎదురైన అవమానకర పరిస్థితి పై అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ కమిషనర్ కు తెలియచేయడం జరుగుతుందని సమాచారం ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్యేలు జగదీష్ రెడ్డి తదితరులున్నారు

రైతు సమస్యలు పరిష్కరించాలి

యూరియా యాప్‌ను మండలాల వారీగా నిర్వహించాలికరెంట్ కోతలు లేకుండా చూడాలి.. పాత పద్ధతిలో సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలి

- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన తెలంగాణ రైతు రక్షణ సమితి.

నర్సాపూర్/కౌడిపల్లి. తెలంగాణ మంజీరా న్యూస్

తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అక్కమొల్ల మైసయ్య యాదవ్ మాట్లాడుతూ.. రైతులకు యూరియా సకాలంలో అందేలా యూరియా యాప్‌ను మండలాల వారీగా నిర్వహించాలని కోరారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక సమయాలను కేటాయించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందుబాటులోఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం వర్షాలు సక్రమంగా లేకపోవడంతో రైతులు సాగు చేసిన పంటలను కాపాడుకోవడానికి విద్యుత్‌పై ఆధారపడుతున్నారని తెలిపారు.పంటలకుఅవసరమైన సమయంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతర సరఫరా అందించాలని కలెక్టర్‌ను కోరారు.పాత పద్ధతిలో రైతు బీమా అమలు చేయాలిరైతు బీమా పథకం గడువు ఆగస్టు 13తో ముగిసిన నేపథ్యంలో గతంలో అమలు చేసిన విధానంలోనే రైతు బీమా పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన రైతులందరికీ బీమా పథకం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే గతంలో సన్న వడ్లలో 33 రకాల ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించారని గుర్తుచేశారు. ప్రస్తుతం కేవలం ఏడు రకాలకే రూ.500 బోనస్ అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడం వల్ల అనేక మంది రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. గతంలో మాదిరిగానే సన్న వడ్లకు సంబంధించిన 33 రకాల ధాన్యానికి రూ.500 బోనస్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతులుఎదుర్కొంటున్న యూరియా, విద్యుత్, రైతు బీమా, సన్న వడ్ల బోనస్ తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. యూరియా పంపిణీని మండలాల వారీగా నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తామని, విద్యుత్ కొరత లేకుండా చూస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రైతు బీమా, సన్న వడ్ల బోనస్ అంశాలను ప్రభుత్వం దృష్టికి

తీసుకెళ్తామని కలెక్టర్ తెలిపినట్లు మైసయ్య యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేశం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి పరశురాం యాదవ్, జిల్లా సభ్యులు పెద్దకోళ్ల మల్లేష్తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ నాయకుల వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్ తెలంగాణ మంజీరా న్యూస్.

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై భగ్గుమన్న యువజన కాంగ్రెస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు ఈరోజు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర శాసనసభ స్పీకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు ఇద్దరూ ఎమ్మెల్సీ ల దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రిజ్వాన్. నర్సాపూర్ పట్టణం మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అజ్మత్ అలీ నర్సాపూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్ అహ్మద్, సాగర్, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ఇతర గ్రామంలో సర్పంచ్లు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తూప్రాన్ మండలంలోని బ్రాహ్మణపలి

,, అక్కన్నపేట రైల్వే స్టేషన్ వద్ద అజంతా ఎక్స్ ప్రెస్ ఆపాలి.

సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ వాస్తవ గారికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు విజ్ఞప్తి

నర్సాపూర్ సెప్టెంబర్ 09 తెలంగాణ మంజీరా న్యూస్

మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు, సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం సంజయ్ కుమార్, వాస్తవ ని ఈరోజు కలిసి నర్సాపూర్ నుండి తూప్రాన్ వెళ్ళే రైల్వే మార్గం బ్రాహ్మణపల్లి గేట్ వద్ద ఫ్లైఓవర్ గురించి మరియు అక్కన్నపేట రైల్వే స్టేషన్ లో అజంతా ఎక్స్ప్రెస్ ఆపాలని ఎంపీ చెప్పడం జరిగింది. రైల్వే జీఎం, కూడా సానుకూలంగా స్పందించి ఈ వారం 10 రోజులలో డీపీఆర్, పూర్తి చేసి మంజూరు చేస్తానని చెప్పడం జరిగింది. ఎంపీ రఘునందన్ రావు గారు ఎప్పుడూ ప్రజల కొరకై ఆలోచిస్తూ ఈ పనులను మంజూరు చేయించినందుకు నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల తరఫున తూప్రాన్ ప్రజల తరఫున ఎంపీ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్,బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాప గారి రమేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసని సురేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండల్ రావు,జిల్లా కార్యదర్శి బిక్షపతి జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్,మండల అధ్యక్షులు రవి మోర్చా జిల్లా నాయకులు విఠల్ నాయక్,నగేష్ గౌడ్ సర్పంచ్ కుమార్,నర్సాపూర్ అసెంబ్లీ మరియు శివంపేట మండల నాయకులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి సెప్టెంబర్ 09 తెలంగాణ మంజీరా న్యూస్

జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వినాయక చతుర్థి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి బుధవారం జిల్లా కలెక్టర్ , ఎస్పీ తో కలిసి కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,గణేష్ ఉత్సవాలు, శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

గణేష్ మండపాల ఏర్పాటులో నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. మండపాల వివరాలను నిర్వాహకులు సంబంధిత అధికారులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలను నివారించేందుకు నాణ్యమైన విద్యుత్ వైరింగ్, తగిన భద్రతా పరికరాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు క్రేన్లు, తగిన లైటింగ్, బారికేడింగ్, అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, తాగునీరు, పారిశుధ్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించేలా ప్రజలు, ముఖ్యంగా యువతలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారునిమజ్జన కార్యక్రమంలో పోలీసుల సూచనలు, నిబంధనలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆవిష్కరించారు. అనంతరం

మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, కాలుష్య నియంత్రణ మండలి, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్అండ్‌బీ, మత్స్యశాఖ, నీటిపారుదల, వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్, అగ్నిమాపక శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, సంగారెడ్డి తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

సెర్ప్--ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలకు బీహార్ గ్రూప్--1 అధికారుల ప్రశంసలు

సంగారెడ్డి సెప్టెంబర్ 09 తెలంగాణ మంజీరా న్యూస్

ఎంసీర్ హెచ్ ఆర్ డి, హైదరాబాద్ నుంచి శిక్షణలో భాగంగా వచ్చిన బీహార్ రాష్ట్రానికి చెందిన 120 మంది గ్రూప్--1 అధికారుల బృందం సంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్యను సందర్శించింది. ఈ సందర్భంగా అదనపు డి ఆర్ డి ఓ సెర్ప్--ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ కార్యక్రమాల గురించి అధికారులకు వివరించారు. అనంతరం మహిళా వ్యాపారవేత్తలతో అధికారుల బృందం ప్రత్యేకంగా ఇంటరాక్షన్ నిర్వహించింది. మహిళా శక్తి పెట్రోల్ బంక్, వాణిజ్య దుకాణ సముదాయం, ఫసల్వాడిలోని కేసర్ సాక్స్ యూనిట్‌ను సందర్శించి, మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న కార్యకలాపాలను పరిశీలించారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి మరియు వ్యాపార అవకాశాలను పెంపొందించడంలో సెర్ప్--మహిళా సంఘాలు చేస్తున్న కృషి అభినందనీయమని బీహార్ గ్రూప్--1 అధికారుల బృందం ప్రశంసించింది. మహిళా సాధికారతకు ఈ కార్యక్రమాలు ఎంతో దోహదపడుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య కోశాధికారి, మహిళా సంఘాల సభ్యులు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, జిల్లా సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజా కవి కాళోజీ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం

సామాజిక, రాజకీయ చైతన్యానికి కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయం

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి సెప్టెంబర్ 09 తెలంగాణ మంజీరా న్యూస్

ప్రజా కవి కాళోజీ నారాయణరావు జీవితం, ఆయన సాహిత్య స్ఫూర్తి, ప్రజా సమస్యలపై ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ పాండు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు తన రచనల ద్వారా ప్రజల సమస్యలు, ఇబ్బందులను ఎప్పటికప్పుడు సమాజం ముందుకు తీసుకువచ్చి ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని నింపారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి, సామాన్యుల గొంతుకగా తన సాహిత్యాన్ని మలిచిన కాళోజీ ప్రజా కవిగా చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. సమాజంలోని అసమానతలు, ప్రజల సమస్యలు, సామాజిక పరిస్థితులపై తనదైన శైలిలో స్పందిస్తూ ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు కాళోజీ అని కొనియాడారు. కాళోజీ ఆలోచనా విధానం, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత కాళోజీ జీవితం, సాహిత్యం, ఆలోచనా విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు కేవలం కవిగా మాత్రమే కాకుండా సామాజిక చైతన్యవేత్తగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. తెలంగాణ సాధన ఉద్యమంలో కాళోజీ సాహిత్య స్ఫూర్తి, ఆయన రచనలు ప్రజల్లో గొప్ప చైతన్యాన్ని నింపాయని అన్నారు. ఆయన సాహిత్యం నేటికీ ప్రజల్లో చైతన్యాన్ని కలిగిస్తోందని, కాళోజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్, డీపీఆర్వో విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏఓ విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 3వ జాతీయ లోక్‌అదాలత్ నిర్వహణ

సంగారెడ్డి సెప్టెంబర్ 09 తెలంగాణ మంజీరా న్యూస్

సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 3వ జాతీయ లోక్‌అదాలత్‌ను 12-09-2026న సంగారెడ్డి జిల్లా కోర్టుతో పాటు జహీరాబాద్, జోగిపేట, నారాయణఖేడ్ మరియు జిన్నారం కోర్టు ప్రాంగణాల్లో నిర్వహించనున్నట్లు సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ట సెషన్స్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జి. భవానీ చంద్ర తెలిపారు.జాతీయ లోక్‌అదాలత్ ద్వారా వివిధ రకాల సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు, కుటుంబ వివాదాలు, బ్యాంకింగ్ మరియు ఇతర రాజీ పడదగిన కేసులను ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాల మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పడుతుందని, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందన న్యాయమూర్తి పేర్కొన్నారు.12 సెప్టెంబర్ 2026న నిర్వహించనున్న 3వ జాతీయ లోక్‌అదాలత్‌లో అత్యధిక సంఖ్యలో కేసులను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులను కోరారు. పెండింగ్ కేసులతో పాటు ప్రీ-లిటిగేషన్ దశలో ఉన్న వివాదాలను కూడా పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునేందుకు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజలు తమ కేసుల పరిష్కారం కోసం సంబంధిత కోర్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ/తాలూకా న్యాయ సేవా కమిటీను సంప్రదించి లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని, జి. భవానీ చంద్ర పిలుపునిచ్చారు.“రాజీ మార్గమే ఉత్తమ మార్గం -- లోక్‌అదాలత్ ద్వారా త్వరితగతిన న్యాయం” అనే లక్ష్యంతో 3వ జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయడానికి అన్ని వర్గాలు సహకరించాలని ఆమె కోరారు.

మట్టి గణపతే మహా గణపతి”

సంగారెడ్డి సెప్టెంబర్ 10 తెలంగాణ మంజీరా న్యూస్

వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ సంగారెడ్డి పట్టణంలో వ్యవస్థాపక అధ్యక్షులు, తోపాజి అనంత కిషన్, బృందం ద్వారా గత 18 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ... పర్యావరణాన్ని కాపాడడం కోసం “మట్టి గణపతే మహా గణపతి” అనే నినాదంతో దాదాపు 5000 మట్టి వినాయకుల ప్రతిమలను సంగారెడ్డి పట్టణ ప్రజలకు ఉచితంగా అందజేస్తుంది.. ఈ పరంపరలో భాగంగా ఈ సంవత్సరం కూడా 5016 మట్టి వినాయకులను పంపిణీ చేయడానికి సిద్ధం చేసి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ఆవిష్కరణ గావింపబడినది..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడానికి వాసవి ఇల్లు సంస్థ వారు చేస్తున్న ఈ కృషి అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి, పుల్లూరి ప్రకాష్, జిల్లా జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు, బండారు యాదగిరి, సంస్థ ఉపాధ్యక్షులు, మ్యాడమ్ రాధాకిషన్, ఆమేటి మహేందర్, కార్యదర్శి కొంపల్లి విద్యాసాగర్, సభ్యులు, నామా భాస్కర్, జూలకంటి మల్లేశం, సుధాకర్ మొదలగువారు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో నాలుగు కల్లు దుకాణాలపై తనిఖీలు

కల్లులో నిషేధిత మత్తు పదార్థం ఆల్ఫాజోలం ఉన్నట్లు గుర్తింపు.. ఆరుగురిపై కేసులు - నర్సాపూర్/తూప్రాన్.

తెలంగాణ మంజీరా న్యూస్

తూప్రాన్ పట్టణంలోని కల్లు దుకాణాలపై ఈగల్ ఫోర్స్, మెదక్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని నాలుగు కల్లు దుకాణాల్లో తనిఖీలు చేపట్టగా, కల్లు నమూనాల్లో నిషేధిత మత్తు పదార్థమైన ఆల్ఫాజోలం ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి నలుగురు సేల్స్‌మెన్‌లు, దుకాణ యజమాని, కల్లు సరఫరాదారుపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం.. కొత్తపల్లి నర్సింహారావు, మాదాసు శ్రీనివాస్ గౌడ్, పంజాల దుర్గాగౌడ్, జాలిగామ సిద్ధిరాములు అనే నలుగురు సేల్స్‌మెన్‌లపై కేసులు నమోదు చేశారు. అలాగే సంబంధిత కల్లు దుకాణం యజమాని రామకృష్ణ, కల్లు సరఫరాదారు శ్రీనివాస్ గౌడ్‌పైనా కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.కల్లులో నిషేధిత మత్తు పదార్థం కలపడం, అక్రమంగా సరఫరా చేయడం తదితర అంశాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నలుగురు సేల్స్‌మెన్‌లను గురువారం కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. ఆల్ఫాజోలం కల్లులోకి ఎలా చేరింది, ఎక్కడి నుంచి సరఫరా అయింది, ఇందులో ఎవరి పాత్ర ఉందనే అంశాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

శిశు గృహం, జువైనల్ జస్టిస్ బోర్డు, సఖి కేంద్రాలను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

పిల్లల సంరక్షణ, భద్రతకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి -- బి. సౌజన్య

సంగారెడ్డి సెప్టెంబర్ 10 తెలంగాణ మంజీరా న్యూస్

జాతీయ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య గురువారం సంగారెడ్డిలోని శిశు గృహం, జువైనల్ జస్టిస్ బోర్డు, సఖి కేంద్రాలను సందర్శించారు. శిశు గృహాన్ని సందర్శించిన సందర్భంగా పిల్లల సంరక్షణ, ఆరోగ్యం, భద్రత, విద్య, వసతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి బాగోగులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. శిశు గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పిల్లలు క్రమశిక్షణతో ఉండేలా అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. పిల్లల సంక్షేమం విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం సఖి కేంద్రాన్ని సందర్శించిన ఆమె, కేంద్రానికి వచ్చే బాధితుల సమస్యలను సానుభూతితో విని, వారికి అవసరమైన న్యాయ, ఇతర సహాయ సహకారాలను అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భార్యాభర్తల మధ్య తలెత్తే కుటుంబ సమస్యలను కౌన్సిలింగ్ ద్వారా సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. బాధితులకు న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించి, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జువైనల్ జస్టిస్ బోర్డును సందర్శించి, బాలల హక్కుల పరిరక్షణ, బాల న్యాయ వ్యవస్థకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. తెలిసీ తెలియక జరిగిన తప్పులు, నేరాల కారణంగా భవిష్యత్తు దెబ్బతినకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, తిరిగి నేరాలకు పాల్పడకుండా మంచి ప్రవర్తనతో ముందుకు సాగాలని బాలలకు సూచించారు.
ఉచిత న్యాయ సహాయం అవసరమైన వారు సంగారెడ్డిలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించడంతో పాటు టోల్‌ఫ్రీ నంబర్ 15100కు ఫోన్ చేసి న్యాయ సహాయం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కే. ధనలక్ష్మి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభం

సంగారెడ్డి సెప్టెంబర్ 09 తెలంగాణ మంజీరా న్యూస్

కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్)లో మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించేందుకు చేపట్టిన బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ఈరోజు అదరపు జిల్లా కలెక్టర్, పాండు ప్రారంభించారు. ఏ ఐ జి హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కె. లలితాదేవి , పి ఐ నసీడీ డీటీమ్ దీప్తి, అడిషనల్ డి ఆర్ డి ఏ, డా. బాలరాజ్, కంది ఎంపీడీఓ,శ్రీనివాస్ సర్పంచ్ సాయి శ్రీరామ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, బ్రెస్ట్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చని తెలిపారు. మహిళలు ఎటువంటి అనుమానాస్పద లక్షణాలు ఉన్నా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని, అందుబాటులో ఉన్న స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడంతో పాటు, ముందస్తు గుర్తింపు--ముందస్తు చికిత్స లక్ష్యంగా ఇలాంటి స్క్రీనింగ్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, సంబంధిత అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలో పదవులు రాని వారు నిరాశ చెందొద్దు, పదవులు వచ్చినా రాకున్నా నేను అందరినీ గుర్తిస్తా

త్వరలోనే మండలాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి కార్యకర్తతో వన్ టు వన్ మాట్లాడతా

సంగారెడ్డి నియోజకవర్గంలోని 4 మండలాలు, 2 మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామక సమావేశంలో జగ్గారెడ్డి

సంగారెడ్డి సెప్టెంబర్ 09 తెలంగాణ మంజీరా న్యూస్

సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామక సమావేశం బుధవారం సంగారెడ్డి పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్‌లో జరిగింది. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ కమిటీలను ప్రకటించారు.అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా, ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ కిసాన్ సెల్‌తో పాటు ఇతర ఫ్రంటల్ ఆర్గనైజేషన్ల కమిటీలను సైతం ప్రకటించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ పార్టీకి పదవులు వచ్చిన వారు, రాని వారు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ గుర్తించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.పార్టీలో పదవులు రాని వారు ఎలాంటి నిరాశకు గురికావద్దని, పదవులు ఉన్నా లేకపోయినా ప్రతి కార్యకర్తను తాను గుర్తిస్తానని జగ్గారెడ్డి అన్నారు. అందరూ కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.అధికారులతో సమీక్ష సమావేశాలుసంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై త్వరలో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు. నాలుగు మండలాలకు చెందిన గెలిచిన, ఓడిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో అధికారుల సమక్షంలో ప్రత్యేక రివ్యూ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.అదేవిధంగా రెండు మున్సిపాలిటీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, అధికారులతోనూ ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 30 నుంచి నాలుగు రోజుల పాటు వరుసగా సమావేశాలు నిర్వహించి, ప్రతి ఒక్కరితో వన్‌టువన్‌గా మాట్లాడతానని చెప్పారు.
ఈ సమావేశాలకు పోలీసు శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను కూడా పిలిచి ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చిస్తామని జగ్గారెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు.

సంగారెడ్డి న్యూ బస్టాండ్‌లో మదర్ ఫీడింగ్ రూమ్ ప్రారంభం

సంగారెడ్డి సెప్టెంబర్ 10 తెలంగాణ మంజీరా న్యూస్

సంగారెడ్డి న్యూ బస్టాండ్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మదర్ ఫీడింగ్ రూమ్‌ను ఈరోజు ప్రారంభించారు.ఈ మదర్ ఫీడింగ్ రూమ్‌ను సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్, వనిత సంతోష్ మరియు జిల్లా సంక్షేమ అధికారి, కె. లలిత కుమారి, ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రయాణించే తల్లులు తమ శిశువులకు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంలో తల్లిపాలు అందించేందుకు మదర్ ఫీడింగ్ రూమ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడంతో పాటు, మహిళలు మరియు శిశువుల సంక్షేమానికి ఇటువంటి సౌకర్యాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిపో మేనేజర్, సుధాకర్ రావు, సీడీపీఓ, చంద్రకళ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త, గడ్డం పల్లవి, సంగారెడ్డి తహసీల్దార్, జయరాం, అంగన్వాడీ సూపర్వైజర్లు, పి ఓ, లింగం, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా మైదానంలో హోరాహోరీ పోరు

కోహీర్‌లో ప్రారంభమైన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి పోటీలు

తెలంగాణ మంజీరా న్యూస్:

కోహీర్ మండలంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కోహీర్‌లోని ఎంపీపీఎస్ లాలకుంట పాఠశాలలో జరిగిన పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.మండల విద్యాశాఖ అధికారి మహ్మద్ జాకీర్ హుస్సేన్ క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం పెరుగుతుందని పేర్కొన్నారు.బిలాల్‌పూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్యజ్యోతి క్రీడాకారులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. పోటీల సమయంలో తగినంత నీరు తాగడం, పౌష్టికాహారం తీసుకోవడం, పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై సూచనలు చేశారు. అనంతరం పీఈటీ సురేఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో క్రీడా ప్రమాణ స్వీకారం చేయించారు.కబడ్డీలో విజేతలు: అండర్-14 విభాగంలో టీఎంఆర్ఈఐఎస్ కోహీర్ విజేతగా, జెడ్పీహెచ్ఎస్ కావేలి రన్నరప్‌గా నిలిచాయి. అండర్-17లో జెడ్పీహెచ్ఎస్ గురుజ్వాడ విజేతగా, జెడ్పీహెచ్ఎస్ దిగ్వాల్ రన్నరప్‌గా నిలిచింది.ఖో-ఖోలోనూ హవా:అండర్-14లో జెడ్పీహెచ్ఎస్ కావేలి విజేతగా, జెడ్పీహెచ్ఎస్ పిచరగడి రన్నరప్‌గా నిలిచాయి. అండర్-17లో జెడ్పీహెచ్ఎస్ పిచరగడి విజేతగా, టీఎంఆర్ఈఐఎస్ కోహీర్ రన్నరప్‌గా నిలిచింది.గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ప్రభు, శారద, సుచరిత, శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. పీఈటీలు సురేఖ, రేవతి, దినాకర్, క్రాంతి సమన్వయంతో పోటీలు కొనసాగుతున్నాయి.

అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి

తెలంగాణ మంజీర న్యూస్..

అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ హరిప్రసాద్ మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేత. సంగారెడ్డి లోకల్ టైమ్స్ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి మహిళా పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న హరిప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆసుపత్రికి చేరుకొని హరిప్రసాద్ మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. పోలీసు శాఖ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారుహెడ్ కానిస్టేబుల్ హరిప్రసాద్ 1993లో ఉమ్మడి మెదక్ జిల్లాలో సివిల్ పోలీసు కానిస్టేబుల్‌గా నియమితులై, అప్పటి నుంచి పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ విశిష్ట సేవలు అందించారు. గత 4 నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న హరిప్రసాద్, ఈ రోజు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వెంట డీఎస్పీ సత్యయ్య గౌడ్, మహిళా పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహేష్ కుమార్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు జనార్ధన్, రమేష్ తదితరులు ఉన్నారు.

సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశం

నర్సాపూర్ తెలంగాణ మంజీరా న్యూస్.

సెప్టెంబర్ 17న నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావుతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని సూచించారు. వేదిక, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతీయ పతాకావిష్కరణ సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు.వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు, ప్రభుత్వ సిబ్బందికి తాగునీటితో పాటు అవసరమైన ఇతర మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ప్రజాపాలన దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. వివిధ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బందితో కలిసి కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ వేడుకల్లో పోలీసు గౌరవ వందనం, బందోబస్తు తదితర అంశాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో అంబదాస్ రాజేశ్వర్, ఆర్డీఓ రమాదేవి, డీఎఫ్ఓ జోజి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్‌డీఓ పీడీ శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఫోరమ్ నాయకులు.

తెలంగాణ మంజీరా ప్రతినిధి సంగారెడ్డి

తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చిట్యాల ఐలమ్మ 41 వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రం లోని చిట్యాల ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐలమ్మ తెలంగాణా సాయుధ పోరాట యోధురాలుగా నిజాం అరాచకాలపై, భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసి వీరనారి గా పోరాట చరిత్ర లో నిలిచరాన్నారు. ఇట్టి కార్యక్రమం లో రజాకాసంఘాల సమితి జిల్లా అధ్యక్షులు నామాల నగేష్, ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, రజక సంఘాల సమితి సంగారెడ్డి మండల అధ్యక్షులు అమిదిపురం రాజు,, రజక సంఘం నాయకులు బాలకృష్ణ,సునీల్, శివరాజ్,చందు, నర్సిములు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు